విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 07 ఆగస్టు 2024 | 8 పేజీలు

2లో

బూదూరులో... భూ కుంభకోణం

- రెవెన్యూ రికార్డులు తారుమారు...?
- దళితుల భూములు కాజేసిన భూ బకాసురుడు
- అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న బాధితులు
- కోట్ల రూపాయలు దోచేసిన రియల్టర్

విశాలాంధ్ర - దొరవారిసత్రం : నిరక్షరాశ్యులైన దళితుల భూములనే లక్ష్యంగా చేసుకొని రెవెన్యూ రికార్డులలోని పేర్లు ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లు సృష్టించి వారి భూములను అమ్మేసి కోట్లకు పడగలెత్తాడు ఓ రియల్టర్. ఒకరు కాదు ఇద్దరు కాదు ఎంతో మంది నిరుపేదల కుటుంబాల పొట్టకొట్టిన ఘనుడు.

ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు

మౌలిక వసతులు కల్పించాలి

- ప్రభుత్వ బీసీ,ఎస్సీ, ఎస్టీ మైనారిటీ హాస్టల్స్ సమస్యలను పరిష్కారించాలి
- పాతబడిన హాస్టల్ భవనాలకు నూతన భవనాలు నిర్మించాలి
- విద్యార్థులతో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం దగ్గర మహాధర్నా

2

క్రీడాకారుల షటిల్ కోర్టు ధ్వంసం చేయడం

దుర్మార్గమైన చర్య

- మంత్రి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్ర రోడ్డు రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి సోమవారం రోజున పుంగనూరు పర్యటనలో భాగంగా విచ్చేయడంతో పట్టణంలో కొంతమంది దుర్మార్గులు గత నెలలో మదనపల్లి రోడ్డులో ఉన్న సెటిల్ కోర్టును కూల్చివేయడంతో ఈ ప్రాంతాన్ని ఆయనకు సెటిల్ కోర్టు క్రీడాకారుల సంఘం నాయకులు చూపిం చడం జరిగింది రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి షటిల్ కోర్ట్ ధ్వంసమైన ప్రాంతాన్ని పరిశీలించి క్రీడాకారుల మనోభావాలను జబ్బు తీసే విధంగా ఇలాంటి దుర్మార్గాలు పాల్పడ్డం చాలా బాధాకరమన్నారు. ఇలాం టి చర్యలు ఏ పార్టీ నాయకులు చేసిన వారి పైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతు ందన్నారు.

2



భూ కుంభకోణం

(మొదటి పేజీ తరువాయి) ఈ రియల్టర్ చేసే మాయలు తవ్వుకుంటూపోతే పుట్ట పెరిగినట్లు పెరిగి బయట పడుతున్నాయి. తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలంలో బూదూరు గ్రామం లో జరిగిన భూకుంభకోణంలో రియల్టర్ చేసినమాయ రెవెన్యూఅధికారులకే తలనొప్పి తెచ్చింది.భూరికార్డులను రెవెన్యూఅధికారుల అండదండలతో తారుమారుచేసి సొమ్ము చేసుకున్నాడు.

రెవెన్యూ రికార్డులు తారుమారు...: దొరవారిసత్రం మండల పరిధిలోని బుదూరూ గ్రామంలోని సర్వే నెంబరు 51-8, 59-1, 37-4, 46-3, 46-23, 46-23, 41-13, 52-5, 37-1, 50-1, 31-24, 53-12 పలు సర్వే నెంబర్లులోని సుమారు 20 ఎకరములకుపైగా భూములను రియల్టర్ కొందరు స్థానికుల సహకారంతో రెవెన్యూ అధికారులకు రూ.లక్షలలో ముడుపులు ముట్టజెప్పి రికార్డులను తారుమారు చేశాడు. వేరేవాళ్లకు విక్రయించి రిజిస్ట్రేషన్‌లు చేయించాడు. విషయం తెలుసుకున్న బాధితులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసి వారి చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నామని బాధిత రైతులు ఆరోపిస్తున్నారు. మాకు ఉన్న కొంత భూమిని కూడా మాకు తెలియకుండానే నకిలీ సంతకాలను సృష్టించి అమ్మేశారని మాకు న్యాయం చేయండి సారూ అంటూ రెవెన్యూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన్నట్లు బాధిత రైతులు వాపోతున్నారు.

భూ రికార్డులను ఏలా మార్చేస్తారు... : మా భూములను మాకు తెలియకుండా రియల్టర్, అతని అనుచరులు రెవెన్యూ అధికారులకు ముడుపులు ఇచ్చి ఎలా మారుస్తారు. దళితులము మాకు చదువురాని మాపై భూ బకాసురుడు మా భూములను వేరొకరికి అమ్మేస్తే వారిపై చర్యలు ఎందకు తీసుకోవడంలేదని గ్రామస్థులు ఆందోళన చేస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ జిల్లా అధికారులు రియల్టర్ చేస్తున్న మోసాలను గుర్తించి మాకు న్యాయం చేయండి సారూ అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ విషయంపై డిప్యూటీ తహసీల్దారు గోపిరెడ్డిని 'విశాలాంధ్ర' వివరణ కోరగా బూదూరు గ్రామంలో రికార్డులు తారుమారు అయి రిజిస్ట్రేషన్లు జరిగాయనే విషయం మా దృష్టికి వచ్చింది. ఇప్పటికే పూర్తి సమాచారాన్ని సేకరించాము. బాధితులే భూమిని సాగు చేసుకుంటున్నారు. గతంలో రెండు సార్లు రెవెన్యూ కోర్టు నిర్వహించాము. ఈ కోర్టుకు రియల్టర్ హాజరుకాలేదు. బాధితులు మాత్రం హాజరయ్యారు. మరళా రెవెన్యూ కోర్టు ఏర్పాటు చేసి ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు చర్యలు తీసుకుంటామన్నారు.

దుర్మార్గమైన చర్య

(మొదటి పేజీ తరువాయి) ఇదే ప్రాంతంలో మరల సెటిల్ కోర్టు నిర్మాణం చేయడానికి సహాయ సహకారాలు అందిస్తామని క్రీడాకారులకు హామీ ఇవ్వడం జరిగింది అనంతరం మంత్రి కి క్రీడాకారులు వినతి పత ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఏ సభ్యులు సి ఎస్ రాజారెడ్డి డాక్టర్ శరన్ కుమార్ ఎన్ అనిల్ కుమార్ భాస్కర్ జెట్టి సుధాకర్ రెడ్డి బజాజ్ శ్రీధర్ రెడ్డి సుజుకి హరి రెడ్డి వాసు సుభాష్ రెడ్డి నాన్ బాల గణేష్ నాన్ బాల కుమార్ నారాయణరాజు రాజేష్ ఆది మోహన్ రెడ్డి పోలీస్ శ్రీనివాసులు సత్య చారి తదితర సభ్యులు పాల్గొన్నారు.

మౌళిక వసతులు కల్పించాలి

విశాలాంధ్ర - తిరుపతి : ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద ఆందోళనలో భాగంగా తిరుపతి నగరంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా వేలాదిమంది విద్యార్థులతో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉదయ్ కుమార్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నవీన్, ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ తిరుపతి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్స్ లో మౌలిక వసతులు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు కనీసం విద్యార్థులకు మరుగుదొడ్లు గాని స్నానపు గదులుగాని లేనటువంటి పరిస్థితి జిల్లాలో నెలకొంది అన్నారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా అనేక ప్రభుత్వ హాస్టల్స్ ఉంటే దాదాపు 70% హాస్టల్లో పాతబడినటివి కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న భవనాలు ఉన్నాయని తెలిపారు. తక్షణమే విద్యార్థుల ప్రాణాలు దృష్టిలో పెట్టుకొని హాస్టల్ విద్యార్థులకు నూతన భవనాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గత ఎనిమిది నెలల నుంచి ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ హాస్టల్ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న మెస్ ఛార్జీలు కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ హాస్టళ్లకు సొంత భవనాలు లేక అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారు తక్షణమే సొంత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో చాలా హాస్టల్స్ లో పరిమితికి మించి ఎక్కువమంది విద్యార్థులు ఉంటున్నారు .తక్షణమే జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు అనుగుణంగా హాస్టల్ గదులు పెంచాలని విజ్ఞప్తి చేశారు.. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్స్ లో పనిచేస్తున్న ట్యూటర్లకు గత సంవత్సరం నుంచి జీతాలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందలేదని తక్షణమే జీతాలు చెల్లించాలని తెలిపారు. ప్రభుత్వ హాస్టల్స్ లో ఖాళీగా ఉన్న వార్డెన్ ట్యూటర్ అటెండర్ కమాటి కుక్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసి విద్యార్థులను పెంచేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల జూనియర్ డిగ్రీ కేజీబీవీపీ గురుకుల మోడల్ స్కూల్లో విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న బోధన బోధ నేతర సిబ్బంది పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.. విద్యార్థులకు పెద్దపీట వేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తక్షణమే విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలు అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను ఏకం చేసి పెద్ద ఎత్తున కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు మహేష్, జిల్లా ఆఫీస్ బేరర్స్ సూర్య, వినయ్, ఓం రాజ్, హరికృష్ణ, చందు,వసుంధర, యూనివర్సిటీ నాయకులు చంద్ర,నగర నాయకులు హరి, మోహన్, సోము తదితరులు పాల్గొన్నారు.

అత్యంత వైభవంగా మహోత్సవాలు జరపాలి

- అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి పట్టణంలో కొలువుతీరిన గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లి అమ్మవారి పునః నూతన ఆలయ యంత్రశిఖర ప్రతిష్ట శిఖర శతచండీ సహిత సహస్ర కలశ కుంబాభిషేక మహోత్సవము 3 రోజులపాటు జరుగు పునః నిర్మాణ కుంభాభిషేక మహోత్సవానికి రెవెన్యూ, మండల, పోలీసులు, పంచాయతీ, విద్యుత్, ఏర్పాట్లపై అధికారులతో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. పులివర్తి నాని మాట్లాడుతూ ఆలయ అధికారులతో, ప్రభుత్వ అధికారులతో, నూతన కమిటీ సభ్యులతో ఈనెల 7,8,9, తేదీలలో జరుగు ఆలయ పున నూతన నిర్మాణ కుంభాభిషేక మహోత్స వానికి ఇప్పటివరకు చేసిన ఏర్పాట్లను మూడు రోజులపాటు భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్ల గురించి అధికారులను అడిగి తెలుసుకు న్నారు. భక్తుల సౌకర్యార్థం పలు సూచనలు చేశారు. అమ్మవారి భక్తులను అడిగి ఉత్సవాలకు సంబంధించిన సలహాలు సూచనలు అడిగి తెలుసుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు దర్శన ఏర్పాటు, పసుపు, కుంకుమ, నిత్యాన్నదానం, భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్లు ఏర్పాట్లు, విద్యుత్ దీపాలు, విద్యుత్ అలంకరణ, వర్షాలు పడుతున్న నేపథ్యంలో తగు జాగ్రత్తలు అన్నదానం మైక్ సెట్, ఆలయ ఆవరణంలో శుభ్రత గురించి పలు అంశాలపై అందరితో కూర్చొని మాట్లాడి వైభవంగా ఉత్సవాలు జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అమ్మ వారి ఉత్సవాలను నలుమూలల వ్యాప్తి చెందేలా మీడియా వారు సహక రించాలని ఎమ్మెల్యే కోరారు. 9వ తేదీన జరుగు మహా కుంభాభిషేక మహోత్సవంలో భక్తులు భారీ ఎత్తున తరలి రావాలని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఎమ్మెల్యే కోరారు. ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్టు ఏ అవసరం వచ్చిన అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొదటగా గ్రామ దేవత శ్రీ మూలస్థానం ఎల్లమ్మ తల్లి కుంబాభిషేకం మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషం ఇచ్చిందని ఆయన తెలిపారు. నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారికి మొక్కుకున్నారు.

గవర్నమెంట్ బీసీ మహిళల హాస్టల్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: పట్టణం లోని గవర్నమెంట్ బీసీ మహిళాల హాస్టల్ నందు సుమారు 250 మంది విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఉచితంగా పంపిణి చేశారు. శ్రీ కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అదేసాల మేరకు టిడిపి నాయకులు కన్నలి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని గవర్నమెంట్ బీసీ మహిళాల హాస్టల్ నందు సుమారు 250 మంది విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, పెన్సిల్స్, పెన్నులు, బాక్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కన్నలి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని, అటు తల్లిదండ్రులకు, ఇటు ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని, ఉన్నత స్థానాలకు వెళ్లాలని విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు వినయ్, బాలాజీ రెడ్డి, ఖాదర్, తదితరులు పాల్గొన్నారు

రైతు సమస్యలు పరిష్కరించండి

- కలెక్టరేట్ ఎదుట రైతుల ధర్నా



విశాలాంధ్ర -చిత్తూరు : రైతు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట పలువురు రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ మోర్చా నాయకులు మాట్లాడుతూ రైతులకు నూరు శాతం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు అందించాలని, మామిడి సీజన్ ప్రారంభం ముందే మామ రైతులు మామిడి గుజ్జు ఫ్యాక్టరీల యజమానులతో సమావేశం నిర్వహించి మామిడికి గిట్టుబా టు ధర ప్రకటించాలని, పాలకు గిట్టుబాటు ధర కల్పించాలని, వ్యవసారం గానికి ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని, చెరుకు రైతుల బకాయిల ను చెల్లించాలని, పంటలకు బీమా సదుపాయం కల్పించాలని, చెరువుల అనుసంధాన ప్రక్రియ వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో నేతలు జగదీశ్వర్ నాయుడు, యువరాజు నాయుడు, కొత్తూరు బాబు , శ్రీనివాసులు, జనార్ధన్, ప్రభాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నాపై తప్పుడు ఆరోపణలు తగవు : ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - కుప్పం: తిరుమల శ్రీవారి దర్శన నిమిత్తం వి ఐ పి సిపార్సు లేఖలు అమ్ముకొన్నట్లు తప్పుడు వార్తలు నాపై వచ్చాయని అవి అవాస్థవాలని ఎమ్మెల్సీ భరత్ ఓ సెల్ఫీ వీడియో ను రిలీస్ చేశారు. శ్రీవారి దర్శన నిమిత్తం వి ఐ పి సిపార్సు లేఖ గుంటూరు టీడీపీ పార్టీకి చెందిన చిట్టిబాబు అనే వ్యక్తి కి నా పి ఎ మల్లికార్జున అనే వ్యక్తి అమ్మినట్టు, అతనికి డబ్బులు ఇచ్చినట్టు ఆరోపణలు వస్తున్నాయని అసలు మల్లికార్జున అనే వ్యక్తి నాకెవరో తెలియదుఅని, అసలు నా పి.ఎ గా మల్లికార్జున అనే వ్యక్తే లేరని, శ్రీవారి దర్శన సిపార్సు లేఖలు అమ్ముకోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితుల్లో నేను గాని నా కుటుంబంగాని లేదు అని, సమాజం లో మాకుటుంబం గౌరవప్రథమైన కుటుంబం అని , కుప్పంలో చంద్రబాబు పై దీటుగా నేను అసెంబ్లీ ఎన్నికల్లో పోటీలో నిలబడ్డానన్న కారణం చేత నాకు చెడ్డపేరు తీసుకుని రావాలని చెడు ఉద్దేశ్యంతోనే ఇలా చేస్తున్నారు అని అన్నారు. గుంటూరు టీడీపీ పార్టీకి చెందిన చిట్టిబాబు అనే వ్యక్తి పోలీసులకు పిర్యాదు చేసినట్టు సమాచారం అందిందని పోలీసుల ఎంక్వయిరీలో నిజానిజాలు తేలుతాయని ఆశిస్తున్నానని సెల్ఫీ వీడియో రూపంలో స్పష్టం చేశారు.

నివాస గృహాలపై దౌర్జన్యం చేస్తున్న వారిని అరికట్టండి సారూ..

- డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందించిన బాధితులు

విశాలాంధ్ర - దొరవారిసత్రం : దొరవారిసత్రం తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం డిప్యూటీ తహసీల్దార్ గోపిరెడ్డికి తనయాలి గ్రామానికి చెందిన భాధితులు వినతి పత్రాని అందజేశారు. మా గ్రామ ంలో సుమారు 25 సంవత్సరాల నుండి గ్రామకంత స్థలంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఆరు ఇల్లు నిర్మించుకున్నాము. మరో 6పూరి ఇల్లు వేసుకుని నివాసము ఉంటున్నాము. అయితే గత కొంతకాలం నుండి గ్రామంలో ఉన్న కొందరు మాపై పెత్తనం చేస్తూ మా ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోవాలని ఒత్తిడి చేస్తు దౌర్జన్యానికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలంటూ డిప్యూటీ తాసిల్దార్ గోపిరెడ్డికి వినతి పత్రం అందజేశారు.

జిల్లాలోని రైల్వే స్టేషన్లలో
మౌళిక సదుపాయాలు కల్పించండి

ఇండియన్ రైల్వే బోర్డు చైర్మన్‌కు చిత్తూరు ఎంపీ వినతి

విశాలాంధ్ర - చిత్తూరు: చిత్తూరు జిల్లాలోని రైల్వే స్టేషన్లలో మౌళిక సదుపాయాల కల్పన పై ప్రత్యేక దృష్టి సారించి, ప్రయాణికులకు సదుపాయాలు కల్పించాలని ఇండియన్ రైల్వే బోర్డు చైర్మన్ కు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలోని పార్లమెంట్ సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ మంగళవారం ఢిల్లీలోని ఇండియన్ రైల్వే బోర్డు చైర్మన్ ను మర్యాదపూర్వ కలిసి, వినతి పత్రాన్ని సమర్పించారు. జిల్లా కేంద్రమైన చిత్తూరులోని రైల్వేస్టేషన్లలో కనీస వసతులు లేక ప్రయాణి కులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ నేపథ్యంలో ఇండియన్ రైల్వే బోర్డు అధికారులు ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కార మార్గాన్ని చూపాలని అలాగే కుప్పం రైల్వేస్టేషన్లో కోచింగ్ టెర్మినల్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. తద్వారా కుప్పం రైల్వే స్టేషన్ ప్రగతికి బాటలు వేసినట్లు అవుతుంది అని తెలియజేశారు. చిత్తూరు ఎంపీ విజ్ఞప్తి పై ఇండియన్ రైల్వే బోర్డ్ చైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ తెలిపారు.

రాస్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: రాష్ట్రీయ సేవా సమితి, టాటా ట్రస్ట్ వారి సౌజన్యంతో మంగళవారం ఏర్పేడు మండలం చిందేపల్లె ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మనిషి జీవితం నేడు పని ఒత్తిడి భారంతో యాంత్రికంగా మారడం వలన తన ఆరోగ్యాన్ని నిర్లక్ష్యంగా చూడడం, వ్యాధి ముదిరితే తప్ప హాస్పిటల్ లకు పోలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. మొదట తన ఆరోగ్యం బాగుంటే తమ కుటుంబం ఆనందంగా అభివృద్ధి చెందుతుందన్నారు. రాస్ ద్వారా అందించే అన్ని కార్యక్రమాలను ఈ పరిసర ప్రాంతాల గ్రామ ప్రజలందరూ తప్పక సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం డాక్టర్ వెంకయ్యబాబు మాట్లాడుతూ... క్యాన్సర్ మహమ్మారి గుండె జబ్బుల తర్వాత అత్యధికంగా ఇబ్బంది పెడుతున్న జబ్బు అని... ఈ మహమ్మారిని ఆదిలోనే గుర్తించకపోతే ఎన్నో సమస్యలకు గురికావలసి వస్తుందన్నారు. ఈ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి రక్తపోటు, మధుమేహం, హెపటైటిస్ బి అండ్ సి ,నోటి క్యాన్సర్ ,రొమ్ము క్యాన్సర్ , గర్భాశయ క్యాన్సర్లకు సంబంధించి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టాటా ట్రస్ట్ డాక్టర్ వెంకయ్య బాబు బృందం, హేమంత్ కుమార్, రెడ్డి కుమారి, మెహతాజ్, మహేంద్ర, రాస్ సిబ్బంది వినోద్, జయలలిత, రాజశేఖర్, పొదుపు సంఘాల సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, రొట్టెలును ఆసుపత్రి సూపరింటెండెంట్ షరీనా చేతుల మీదుగా పంపిణీచేశారు. .కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు కటకం శ్రీనివాసులు ట్రస్టు సభ్యులు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హాస్పిటల్ సూపరింటెండెంట్ షరీనా మాట్లాడుతూ ట్రస్టు తరుపున పేదలకు సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి మన్నులు పొందాలని భవిష్యత్తులో కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ అభివృద్ధి పథంలో నడవాలని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఈ ట్రస్టు మంచి గుర్తింపు స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ పెరిమేటి చెంచయ్య, ట్రెజరర్ దోనుపర్తి. దామోదర్ రావు, సభ్యులు ఎస్ కే రఫీ, అత్తి మంజీర్ గోపాల్, చవలా. సురేంద్రబాబు,పి.ఎన్.ఎం, నరసింహులు, హాస్పిటల్ సిబ్బంది సాయి, తదితరులు పాల్గొన్నారు.

మా భూమిని మాకు ఇప్పించండి

విశాలాంధ్ర -తిరుపతి : ఓజిలి మండలంలోని అత్తివరం గ్రామ పంచాయతీ గిరిజన కులమున చెందిన ఈగ కృష్ణయ్య మంగళ వారం తాహసిల్దార్ పద్మావతి కి అర్జీ ఇచ్చి మా భూమిని మాకు ఇప్పించండ ని మొరపెట్టుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్తి వరం గ్రామ పంచాయతీ రెవిన్యూ పరిధిలో మా తండ్రి సుబ్బరామయ్యకు ప్రభుత్వం వారు సర్వేనెంబర్ 330/2 లో 5 ఎకరాల భూమిని జాయింట్ పట్టా ఇచ్చి ఉన్నారు. ఆర్థిక స్తోమత లేక సక్రమంగా వ్యవసాయం చేయలేకపోవడంతో ఈ భూమి బీడుగా ఉన్నది. ఇది గమనించి నాయుడుపేట మండలానికి చెందిన కొందరు వ్యక్తులు మా భూమిని ఆక్రమించుకున్నా రు. అక్రమణ దారులు తొలగించి మా భూమిని మాకు ఇప్పించాలని ఓజిలి తాహసిల్దార్ పద్మావతిని ఈగ కృష్ణయ్య మరియు వారి కుటుంబ సభ్యులు మొరపెట్టుకున్నారు.

కుష్టు వ్యాధి నిర్ధారణ సర్వే జరగాలి

- వైద్య అధికారి దివాకర్

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండలంలో కుష్టి వ్యాధి నిర్ధారణ సర్వే గడపగడపకు వెళ్లి నమోదు చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి దివాకర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా కార్యకర్తల మాసాంతరపు సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నోడల్ అధికారి శ్రీమతి జ్యోతి మాట్లాడుతూ గ్రామాలలో కుష్టి నిర్ధారణ సర్వే లో అనుమానితులు కేసులు గుర్తించాలన్నారు. ప్రతి గ్రామంలో గడపగడపకు వెళ్లి కుష్టి వ్యాధి పై అవగాహన కల్పించాలన్నారు వ్యాధి నిర్ధారణ అయితే సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు అందుబాటులో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం అందించబడుతుందని వారికి భరోసా ఇవ్వాలన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య వైద్య అధికారి దివాకర్ మాట్లాడుతూ తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా ప్రతి అంగన్వాడిలోనూ గర్భవతులకు, తల్లులకు ,యుక్త వయసు బాలికలకు,మరియు వారి కుటుంబ సభ్యులకు తల్లిపాలు యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేయాలని కోరారు, మూఢనమ్మకాలు వదిలి ముర్రుపాలు కచ్చితంగా బిడ్డకు పుట్టిన గంటలోపు తాగించాలని వారికి అవగాహన కల్పించారు, సిహెచ్ఓ డి ఎన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొత్త గర్భవతులు 12 వారాల లోపు నమోదు చేసి వారికి ఇవ్వవలసినటువంటి సేవలు సకాలంలో అందించాలన్నారు, ఆరోగ్య కేంద్రంలో నమోదు అయ్యేటట్లు చూడాలన్నారు, గర్భం దాల్చిన ప్రతి మహిళ కాన్పు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు, 108, ఉపయోగం104 సేవలు, తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వీటన్నిటిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో ప్రతి శుక్రవారం ఫ్రైడే పాటించాలని వెల్లడించారు, ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆశా కార్యకర్తలు సచివాలయం నర్సులు పాల్గొన్నారు.

అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న

- తుమ్మూరు మునిమోహన్

విశాలాంధ్ర - గూడూరు : అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పది అని శ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ తుమ్మూరు మునిమోహన్ పేర్కొన్నారు.మంగళవారం గూడూరు పట్టణంలోని శ్రీ కళ్యాణ వీర భద్ర స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మంగళ వారం క్రమం తప్ప కుండా అన్నదాన కార్యక్రమం చేపడుతున్నామన్నారు. దాతల సహకారం మరువ లేనిదాన్నారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి దాతగా విజయకుమార్, సుప్రజ దంపతులు వ్యవహరించారు.

బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరంలోని శ్రీ బంగారం ఆలయంలో మంగళవారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పుష్పాలతో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. గ్రామ దేవత శ్రీ బంగా రమ్మ ఆలయములో పొంగల్ బెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుండి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కే ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలి యార్, కార్యదర్శి చంద్రశేఖర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ నమోదు చేసుకోండి : ఇన్‌చార్జ్ ఎంపీడీవో

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండలంలోని 28 పంచాయతీల ప్రజలు ఆధార్ కార్డు నమోదు చేసుకోవాలని ఇన్చార్జి ఎంపీడీవో త్రివిక్రమ్ రావు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఆధార్ కేంద్రాలు పల్లమాల, వెస్ట్ వరత్తూరు, సచివాలయాల పరిధిలో ఉన్నాయి, మండల కేంద్రంలో సచివాలయంలో మంగళవారం శుక్రవారం దినాలలో ఆధార్ నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు.వివిధ రకాల ఆధార్ నమోదు కేంద్రాలలో వాటి నిర్వహణ సమయాలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు మరియు మీ దగ్గరి ఆధార్ నమోదు కేంద్రంలో ఆధార్ కోసం కొత్త దరఖాస్తుదారులు నమోదు చేయడానికి కచ్చితంగా ఉన్నత స్థాయి అధికారి ధ్రువీకరణ ఉండాలన్నారు, చిన్నపిల్లను చేర్చడం, బయోమెట్రిక్ ,ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు కొత్తగా నమోదు చేసుకోవాల్సిన వారికి ఇది సదవకాశం అన్నారు,పిల్లలు 5 సంవత్సరాలు నిండిన తర్వాత వారి బయోమెట్రిక్ డేటాను సమర్పించడానికి ఆధార్ కేంద్రంలో అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రాథమిక లక్ష్యంతో ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా పల్లమాల పంచాయతీ సచివాలయంలో ఆధార్ నిర్వహణ వ్యక్తి పెరిమిడి రవి ఆధార్ నమోదు చేశారు, పంచాయతీ పరిధిలోని ఉప గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

గుండెపోటుతో టిడిపి కార్యకర్త మృతి

- ఎమ్మెల్యే నివాళి

విశాలాంధ్ర- సత్యవేదు: మండలంలోని దళవాయి అగ్రహారంకు చెందిన టీడీపీ కార్యకర్త,ట్రాక్టర్ మెకానిక్ బాలాజీ మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు.సమాచారం అందుకున్న ఎమ్మెల్యే ఆదిమూలం మృతుని స్వగ్రామమైన దళవాయి అగ్రహారంనకు చేరుకొని బాలాజీ భౌతికకాయానికి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా బాలాజీ కుటుంబాన్ని పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎమ్మెల్యే భరోసా కల్పించారు.అనంతరం జడేరిలో గత వారం మృతి చెందిన టీడీపీ నేత మునస్వామి యాదవ్ ఇంటికి చేరుకొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.అదే విధంగా మండలంలోని కన్నావరం గ్రామానికి చేరుకుని ఇటీవల మృతి చెందిన జనసేన పార్టీ మండల కార్యదర్శి జ్యోతీశ్వర్ తల్లి ధనలక్ష్మి చిత్రపటానికి నివాళులు అర్పించారు.అనంతరం జనసేన మండల పార్టీ కార్యదర్శి జ్యోతీశ్వర్ను,అతని కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు పరమశివం,మురళి (కోళ్ల చిన్న) బాలరాజు,శశి నాయుడు,ధనశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వైద్యాధికారి, ఆర్.డి.ఓ. పర్యటన

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం శీలంవారిపల్లి కి సమీప లో గల ఎస్.టి కాలనీని సందర్శించిన పలమనేరు ఆర్.డి.ఓ. మనోజ్ కుమార్ రెడ్డి మరియు జిల్లా వైద్యాధికారి ని డా.ప్రభావతి దేవి. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ సోమల మండలం 81 చిన్న ఉప్పర పల్లి పంచాయతీ ఇర్లపల్లి లో ఉన్న ఈశ్వరమ్మ, వెంకట రమణ ల కుమార్తె పూర్ణిమను పుంగనూరు మేలు పట్ల గిరిజన బాలిక ల వసతి గృహంలో చదువు కోసం పంపించారు. బాలిక 7 వ తరగతి చదువుతున్నట్లు తెలిపారు. కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో బాధప డుతున్న బాలికకు సరైన పర్యవేక్షణ లేదన్నారు. వసతి గృహంకి బాలికను తీసుకుని వెళ్లి పొమ్మని తల్లిదండ్రులు కు వార్డెన్ సమా చారం అందించినట్లు తెలిపారు. తల్లిదండ్రులు సోమల లోని ,పి.ఎం. పి లేక ఆర్.ఎం.పి.ల వద్ద బాలిక కు వైద్యం అందించినట్లు తెలి పారు. అనంతరం అక్కడ వైద్యం తో పురోగతి లేనందున బాలిక ను తిరుపతి రుయా తరలించారనితెలిపారు. అక్కడ జ్వరం తగ్గక పోవడంతో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు తెలి పారు. ఈ బాలిక మృతిని కొన్ని వార్తా పత్రికలలో డెంగ్యూ జ్వరం తో మరణించినట్లు ప్రజల లో వ్యతిరేకంగా సంకేతాలు వెళ్ళయాని వైద్యులు తెలిపారు. వైద్యులు సమాచారం మేరకు వైరల్ ఫీవర్ తోనే చనిపోయినట్లు తెలిపారు. అలాగే గ్రామాల్లోని ప్రజలు సమీపంలోని రోగగ్రస్తులును ప్రభుత్వ వైద్యశాల చికిత్స చేసుకో వాలని సూచించారు. సోమల ప్రభుత్వ వైద్యశాలలో అనుభవ జ్ఞులైన వైద్యులు అందుబాటులో ఉంటారని, అలాగే రక్త నమూనా పరీక్షలును ఉచితంగా సేవలు అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకొన్నదని తెలిపారు. గ్రామాల్లో అంటువ్యా ధులు ప్రభల కుండా పారిశుద్ధ్య పనులును సంబంధించిన అధికా రులు చేపట్టాలని సూచిం చారు. గ్రామంలో వైద్య బృందం పర్యటించి మలాథీయన్ ను నీటి గుంట లో ,ఇళ్ల పరిసరాలను పరిలించి అంటూ వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బంది తెలియ జేసారు. ప్రజలుకు ప్రభుత్వ వైద్యాధికారులు సేవలను వినియోగిం చుకోవాలని తెలిపారు. అనుభవం లేని ప్రయివేటు వైద్యుల వద్దకు వెళ్లరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డా.జయసింహ, జిల్లా మలేరియా వైద్యులు డా.అనిల్ కుమార్ సహాయ డి. ఎం.ఓ. రామచంద్రరెడ్డి ఇంచార్జి ఎం.డి.ఓ. లక్ష్మీదేవి, ఇంచార్జి తహసీల్దార్ రామ మూర్తి, వైద్యసిబ్బంది అమర నాథ్, గీత కార్యదర్శి లు రెడ్డెప్ప, జయశంకర్, మని ఆర్.ఐ. శుభుక్తుల్లా ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సేవ చేయాలన్నదే నా తపన

- డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: సేవ చేయాలన్నదే తన తపన అని సంఘ సేవకులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు చెప్పారు. శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కిరణ్ విజ్ఞప్తి మేరకు మంగళవారం యల్లంపాటి కోటేశ్వరబాబు విద్యార్థులకు నాణ్యమైన వాలీబాల్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు మాట్లాడుతూ... సమాజ సేవ చేసే భాగ్యం తనకు శ్రీకాళహస్తీశ్వరస్వామి కల్పించినందుకు ఎంతో అదృ ష్టంగా భావిస్తున్నానన్నారు. తాను నిరుపేద కుటుంబం నుంచి వచ్చానని... పేదల కష్టాలు తనకు తెలిసినందున వారికి అండగా నిలవాలని నిశ్చయించుకున్నానని ఆయన తెలి పారు. పేద విద్యార్థులకు సేవ చేయడంలో ఉన్న సంతృప్తి ఎందులో లేదన్నారు. తాను ఇప్పటికే శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు మండలాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేశానన్నారు. ఇక కొవిడ్ వేళ మూగ జీవాలకు సేవ చేశానని... ఇందుకు తనకు ఆంధ్రశ్రీ అవార్డు ప్రదానం చేశారని కోటేశ్వరబాబు ఈ సందర్భంగా గుర్తుచేశారు. అదేవిధంగా తన సేవలకు ఇటీవలనే డాక్టరేట్ లభించింద న్నారు. భవిష్యత్తులో కూడా ఈ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానన్నారు. ఇక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ... డబ్బు ఉన్నప్పటికీ పేదలకు సేవ చేసే గుణం కొందరికే ఉంటుందన్నారు. అయితే డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు నిరుపేద కుటు ంబం నుంచి వచ్చినా... ఆయనలో సేవ చేసే గుణం మెండుగా ఉందన్నారు. అందుకే ఆయనకు పలు అవార్డులతో పాటు డాక్టరేట్ కూడా లభించింద న్నారు. కోటేశ్వర బాబును ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు పోవాలన్నారు. కాగా కోటేశ్వర బాబును పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో రెండు వర్గాల మధ్య ఘర్షణ
పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్ర మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి పుంగనూరు పట్టణంలో సోమవారం రోజున పర్యటించడంతో ఈ పర్యటనలో పట్టణ నాయకులు అర్బీటి బాబు అనుచరులు మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి అనుచరుల మధ్య చిన్నపాటి గొడవ కావడం జరిగింది. ఈ గొడవలో మాధవరెడ్డి అనుచరులు అర్బీటి బాబు అనుచరులపై దాడి చేయడంతో మంగళవారం రోజున అర్బీటి బాబు నిన్నటి రోజున దాడి చేసిన వారిని పిలిచి ఒకే పార్టీలో ఉన్న మనం ఘర్షణ పడడం మంచి పద్ధతి కాదని మాధవరెడ్డి మండలించడానికి ఇంటి వద్దకు పిలవడం జరిగింది దీనితో విషయం తెలుసుకున్న మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి మండలం లోని నాయకులు కార్యకర్తలతో కలిసి అర్బీటి బాబు నివాసానికి చేరుకోవడం జరిగింది దీనితో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడడంతో విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి ఇరు వర్గాలను పోలీస్ స్టేషన్కు రావాలని హెచ్చ రించడం జరిగింది దీనితో ఇరువర్గాల వారు ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసులు నమోదు చేయడం జరిగింది ఏదేమైనా ఒకే పార్టీలో ఇలాంటి ఘర్షణలకు తావుని ఇవ్వకూడదని ఇరు నాయకుల అనుచరులను కట్టడి చేయాల్సిన అవసరం ఉందని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా ఇరువురు సూచనలు చేయడం జరిగింది.

లడ్డూ కౌంటర్లను పరిశీలించిన ఆదనపు ఈవో

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమలలోని లడ్డూ కాంప్లెక్స్ను మంగళవారం సంబంధిత అధికారులతో కలిసి టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి పరిశీలించారు.పోటు పేష్కార్ శ్రీనివాసులుతో పాటు అడిషనల్ ఈవో లడ్డూ కాంప్లెక్స్ను సందర్శించి దర్శనం టిక్కెట్లపై కౌంటర్లలో లడ్డూలు జారీ చేసే విధానాన్ని పరిశీలించారు. అనంతరం లడ్డూ ప్రసాదాల తయారీకి సంబంధించిన ముడిసరుకుల నిల్వ ఉన్న ఉగ్రాణం కూడా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో విజివో నంద కిషోర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆగస్టు 7వ తేదీన పురుశైవారి తోట ఉత్సవం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : శ్రీ ఆండాళ్ అమ్మవారి తిరువడిపురం శాత్తుమొరను పురస్కరించుకుని ఆగస్టు 7వ తేదీన తిరుమలలో పురుశైవారి తోట ఉత్సవం ఘనంగా జరుగనుంది.పురాణాల ప్రకారం పాండ్య దేశంలో పరమ విష్ణుభక్తుడైన శ్రీ విష్ణుచిత్తుడికి చెందిన తులసీవనంలో ఆషాడ శుక్ల చతుర్ధి నాడు పూర్వఫల్గుణీ నక్షత్రంలో భూదేవి అంశగా ఆండాళ్(గోదాదేవి) అమ్మవారు ఆవిర్భవించారు.ఈ పవిత్రమైనరోజు సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు పురుశైవారితోటకు వేంచేపు చేస్తారు. అక్కడ నివేదనల అనంతరం స్వామి, అమ్మవార్లు బయల్దేరి పొగడ చెట్టు వద్దకు రాగానే హారతి ఇస్తారు. హారతి, పుష్ప మాల, శ్రీ శఠారి పొగడ చెట్టునకు సమర్పిస్తారు. శ్రీ శఠారికి అభిషేకం అనంతరం తిరిగి తిరుచ్చిపై ఉంచుతారు. అక్కడ నుంచి స్వామి, అమ్మవార్లు ఆలయ మాడ వీధుల గుండా ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి చేరుకుంటారు.

పెరిటి9చే మ్యూజిక్ ఆఫ్ హెూప్స్

విశాలాంధ్ర - తిరుపతి : గర్భవతులను దృష్టిలో ఉంచుకొని పేర్టీ9 పెర్టిలిటి సెంటర్ ఆధ్వర్యంలో మహిళలకు మ్యూజిక్ ఆఫ్ హెూప్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సమస్త సీఈవో వినేష్ గాదియా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవ వారంలో భాగంగా ఆంధ్ర ప్రదేశ్, తెలంగా ణా అంతటా 15 వేర్వేరు ప్రదేశాలలో వీధి నాటకాలు, నాటకాలను ప్రదర్శించింది. తద్వారా అధిక సంఖ్య లో ప్రజలకు చేరువైంది. ఈ ప్రదర్శనలు అనుకూలమైన ప్రభావవంతమైన పద్ధతిలో సాధారణ ప్రజల కోసం వంధ్యత్వం, ఐవిఎఫ్ పట్ల ఉన్న అపోహలను నిరువృత్తి చేసామన్నారు.సగీతం మానసిక ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని నిరూపించబడింది, ఇది ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. ప్రశాంతత, విశ్రాంతి భావాన్ని కలిగిస్తుందన్నారు. ఈ ప్రచారంలో భాగర్టీ9 మ్యూజిక్ ఆఫ్ హెూప్ను ప్రారంభించింది, ఇది వంధ్యత్వానికి చికిత్స చేసే ప్రయాణంతో సంపూర్ణత, ప్రశాంతతను అనుసంధానిం చడానికి రూపొందించబడిన ఒక మధురమైన సంగీతం. ఈ ట్యూన్ విడుదల సమయంలో, ప్రేక్షకులు శాంతియుత వాతావరణంలో ట్యూన్ విన్నారు, దాని ప్రశాంతత ప్రభావాలను పూర్తిగా అనుభవించడానికి ఇది వీలు కల్పించిందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు

ఆగస్టు 12 మరియు 13వ తేదీలలో టిటిడిలో
సెల్ ఫోన్‌లు మరియు వాచీల టెండర్ కం వేలం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలకు భక్తులు కానుకగా సమర్పించిన సెల్ ఫోన్లు మరియు వాచీలు టిటిడిలో ఆగస్టు 12 మరియు 13వ తేదీలలో టెండర్ కం వేలం (ఆఫ్ లైన్) ద్వారా వేలం వేయనున్నారు. ఇందులో ఉపయోగించినవి/ పాక్షికంగా దెబ్బతిన్న సెల్ ఫోన్లు (22 లాట్లు) మైక్రోసాఫ్ట్, ఆసస్, జీఓణి, హువై, ఎల్జీ, మోటోరోలా, సోనీ, రెడ్ మీ , యం ఐ, ఐటెల్, లెనోవా, రియల్ మి, పోకో, ఆనర్, మైక్రోమాక్స్ , నోకియా, కార్బన్, లావా, జీఓ, సెల్కాన్, యెల్ యెఫ్ వై ఇతర సెల్ ఫోన్లు వున్నాయి. అదేవిధంగా ఉపయో గించినవి/ పాక్షికంగా దెబ్బతిన్న వాచీలు (13 లాట్లు) టైటాన్, ఫాస్ట్ ట్రాక్, సోనాటా, హెచ్ యం టి, కాసియో, టైమెక్స్ , స్మార్ట్, సిటిజెన్ , ట్రైమ్స్, టైమ్ వెల్, ఫోస్సిల్ మొత్తం (35) లాట్లు ఉన్నాయి. ఆసక్తి కలిగిన వారు ఇతర వివరాలకు స్థానిక జనరల్ మేనేజర్ (వేలములు)/ఏఈఓ (వేలములు) , టిటిడి, హరేకృష్ణ మార్గ్, తిరుపతి లో/ 08772264429 ఫోన్ నెంబర్ లో/ టిటిడి వెబ్సైట్ ఇఇఇ.అతిబఇఘిశ్రీ.శితీన్ర ద్వారా గాని సంప్రదించగలరు.

మట్టి రోడ్డుకి మోక్షం ఎప్పుడు

విశాలాంధ్ర - నాయుడు పేట :నాయుడు పేట పట్టణపరిధిలో పలు వీధులు నేటికీ మట్టిరోడ్లుగా దర్శనమిస్తున్నాయి. నాయుడుపేట డిఎస్పి కార్యాల యం,తాసిల్దార్ కార్యాలయం,కోర్టు భవనము వెనుక వైపు ఉన్న రోడ్డు ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో,బురదమయంగా మారిపోయింది . ఈరహ దారి వెంబడి ప్రయాణం చేసే విన్నమాల గ్రామస్తులుతోపాటు ప్రభుత్వ కార్యాలయాలలో పనులుకోసం వస్తున్న అర్జీదారులు అవస్థలు పడుతు న్నారు.పట్టణపరిధిలో ఉన్న మట్టిరోడ్లను,సిమెంట్ కాంక్రీట్ రోడ్లుగా మార్చి,ప్రజలకుఅందుబాటులోకితీసుకురావాలనిస్థానికులు కోరుతున్నారు.

మద్యం బాటిల్ల పట్టివేత

విశాలాంధ్ర - నాయుడు పేట : అక్రమంగా తరలిస్తున్న 72 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ సిఐ అరుణకుమారి తెలిపారు.నాయుడుపేట పాతబస్టాండ్ సమీపంలో మోటార్ సైకిల్ పై ఇద్దరు వ్యక్తులు ఎటువంటి అనుమతులు లేకుండా 72 మద్యం బాటిళ్లు తరలిస్తుండగా తాము అదుపులోకి తీసుకున్నట్లు ఆమె తెలిపారు. మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకుని,ఇద్దరిపై కేసు నమోదు చేశామని ఆమె తెలిపారు.

దొంగలు వీర విహారం

విశాలాంధ్ర-పెళ్లకూరు: మండలంలోని అర్థ మాల పంచాయతీ నందు కొప్పల వెంకయ్య రైతు 5 ఆవులను పోషిస్తూ వాటి ఆధారంగా జీవనం సాగిస్తూ ఉండేవాడు. గురువారం ఆరోగ్యం సరిలేక ఆసుపత్రికి వెళ్లి ఆరోగ్యం చూపిచ్చుకుంటూ ఉండగా ఆ రాత్రి మూడు ఆవులను దొంగలు దొంగలించడం జరిగింది. పోలీసులకు విన్నపించుకున్న పోలీసు యంత్రాంగం పట్టించుకున్న దాఖలాలు లేవు అనుమానంతో ముగ్గురు పేర్లు రైతు చెప్పగా వారిని పిలిచి విచారించారు. సార్ ఆవులను మేమే తోలుకో పోయాము అమ్ముకొని వచ్చామని ధైర్యంగా చెప్పారు. పోలీసుల మాత్రం వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారు. అర్ధ మాల పంచాయతీలో ఆ రైతు కాకుండా నెలరోజుల నుండి దొంగతనాలు జరుగుతూ ఉండగా పంచాయతీ ప్రజలందరూ ఎప్పుడు ఏం జరుగుతాయో అని భయాందోళనలతో గుప్పిట్లో ప్రాణాలు పెట్టుకుని బతుకుతున్నారు. పోలీసులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు. రెండు పొట్టేలు దొడ్డగ రమేష్ అనే రైతు దొంగతనం జరిగాయి. ఒక పొట్టేలు పాలుచూరు నాగార్జున దొంగతనం జరిగినాయి. అంగనవాడి బోరింజన్ దొంగతనం జరిగింది. ఇలా ఎన్ని దొంగతనాలు జరిగిన పోలీసుల మాత్రం వాటిపై దృష్టి సాధించి పట్టుకొని ప్రజలకు న్యాయం చేయకుండా దొంగలను ప్రోత్సహించడం ఎంతవరకు కరెక్ట్ అని గ్రామ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. పై అధికారులైన మాకు న్యాయం జరిగేలా చూడాలని గ్రామ ప్రజలు ప్రాధేయ పడుతున్నారు.

కార్ పార్కింగ్ టెండర్ రద్దు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన కార్ పార్కింగ్ టెండర్ రద్దయింది. ఇటీవల జరిగిన టెండర్లలో కేవలం ఇద్దరు మాత్రమే పాల్గొన్నారు. రూ. 95 లక్షలకు టెండర్‌ను దక్కించుకోవడానికి ప్రయత్నించారు. అయితే తక్కువ ధరకు టెండర్ రావడంతో దేవదాయశాఖ అధికారులు రద్దు చేశారు. గత ఏడాది నవంబరు నుంచి శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ సిబ్బంది కార్ పార్కింగ్ వసూలు చేస్తున్నారు. నెలకు సరాసరి రూ.20 లక్షలు ఆదాయం వస్తోంది. పార్కింగ్ రుసుం వసూలులో కొందరు చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. అయినా నెలకు రూ..20 లక్షలు వసూలు అవుతోంది. అంటే ఏడాదికి రూ.2.40కోట్లు ఆదాయం వస్తోంది. కొందరు నాయకులు కలిసి టెండర్లలో పాల్గొన్నారు. కేవలం రూ.95 లక్షలతో టెండర్లు వేశారు. ధర తక్కువగా ఉండటంతో దేవదాయ శాఖ అధికారులు రద్దు చేశారు. దీంతో ఆలయానికి రూ.కోటి ఆదాయం మిగిలింది.

బెల్ట్ షాపుపై ఎక్సైజ్ అధికారుల దాడులు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలం రామచంద్రాపురం గ్రామంలో అక్రమంగా నడుస్తున్న బెల్టు షాపుపై సంబంధిత ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ అధికారులు దాడులు చేశారు. మంగళవారం ఉదయం ఎక్సైజ్ ఎస్సై శశిధర్ తమ సిబ్బందితో గ్రామానికి చేరుకొని బెల్ట్ షాప్పై దాడులు జరిపారు. ఇందుకు సంబంధించి అక్రమంగా నిల్వ ఉంచిన 8 మద్యం త సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో బెల్టు షాపు నడుపుతున్న నిర్వాహకులు మస్తాన్ను అదుపులోకి తీసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసిన ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ అధికారులు నిందితుడికి 41 నోటీస్ ఇచ్చి స్టేషన్ బెయిల్పై విడిచిపెట్టినట్టు ఎక్సైజ్ అధికారులు పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు విలువ 1040 రూపాయలు ఉంటుందని చెప్పారు.

ఎమ్మెల్యే థామస్‌కు గజమాలతో పాస్టర్లు సత్కారం

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరం మండలం, శ్రీ రంగరాజపురం మండలం లోని పాస్టర్లుచే మంగళవారం కార్వేటి నగర్ మండలం అమ్మపల్లి రోడ్డు క్రాస్ వద్ద ఎమ్మెల్యే డాక్టర్ వీఎం థామస్‌ను గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాస్టర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. చర్చిలు అసంపూర్తిగా ఉంటే అలాంటి వాటిని గుర్తించి సమస్యలు ఉంటే ఆర్థికంగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో క్రైస్తవులకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేంద్ర రెడ్డి, తెలుగు యువత కార్యదర్శి బిగల రమేష్, నాయకులు సోమశేఖర్ యాదవ్, వెంకటమణి, చంద్రమోహన్, తిరుమలయ్య, ప్రసాద్, రుక్కుబాబు, మురళి, రాజా తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను కలిసిన సర్పంచ్ కనకమ్మ దంపతులు

విశాలాంధ్ర-గంగాధర్ నెల్లూరు: నూతనంగా బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ వి చంద్రశేఖర్ ను కొత్త వెంకటాపురం సర్పంచ్ కనకమ్మ ఆమె భర్త మార్కొండ నాయుడు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయన సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఎన్నో రెవెన్యూ సమస్యలు ఉన్నాయని వీటిని న్యాయబద్ధంగా పరిష్కరించాలని వారు తాసిల్దారును కోరారు దీనికి ఆయన ఇస్తా అనుకూలంగా స్పందిస్తూ మా దృష్టికి వచ్చిన ప్రతి ఒక సమస్యను పరిష్కరిస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు స్వామి దాస్ నాయకులు శ్రీనివాసులు నాయుడు రవి నాయుడు బాబు నాయుడు మోహన్ నాయుడు చిదంబరం తదితరులు పాల్గొన్నారు.

సృష్టిలో తల్లిపాలకు మించిన అమృతం లేదు

- ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలోని నంద ఫంక్షన్ హాలు నందు మంగళవారం ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలను అంగన్వాడీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట తెలుగుదేశం పార్టీ శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు అంగన్వాడీలు పూలవర్షంతో స్వాగతం పలికారు. బాలామృతంతో చేసిన పలహారాలను ఎమ్మెల్యే తిని చాలా రుచిగా ఉన్నాయని అభినందించారు. సిడిపిఓ. శారద ఎమ్మెల్యేను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అంగనవాడి ప్రాజెక్ట్ కార్యదర్శి మేకల హైమావతి మాట్లాడుతూ గత ప్రభుత్వం మాకు ఎటువంటి గుర్తింపు లేదని, 206 అంగన్వాడి కేంద్రాల సమస్యలను శాసన సభ్యురాలికి తెలిపారు. ఈ సందర్భంగా సులూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయ శ్రీ మాట్లాడుతూ త్వరలోనే అన్ని సమస్యలకు పరిష్కారం చేస్తామని, అలాగే పుట్టిన బిడ్డకు ఒక గంటలోనే తల్లిపాలు ఇవ్వాలని పోషకాలతో శక్తినిచ్చేది ఒక తల్లిపాలు మాత్రమే అని రెండు సంవత్సరాల వరకు బిడ్డకు తల్లి పాలు ఇవ్వవచ్చు అన్నారు. వాటిలో అపోహలు ఏమీ లేదని సృష్టిలో తల్లిపాలకు మించిన అమృతం మరేది లేదన్నారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యులు సూళ్లూరుపేట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తిరుమూరు సుధాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఆకుతోట రమేష్, అలవల శ్రీనివాసులు, అంగన్వాడీలు హైమావతి, మనిషా సింగ్, అంకమ్మ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యంతో ముందుకు సాగాలి

విశాలాంధ్ర-గంగవరం: విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగినపుడే గమ్యాన్ని సాగించడం సాధ్యం అవుతోదని పలమనేరు డీఎస్పీ రఘువీర్ విష్ణు అన్నాడు. మంగళవారం మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా విద్యార్థులు తమ చదువును ఇష్టంతో కొనసాగాలని అప్పుడే లక్ష్యము చేరుకోగలమాన్నారు. విద్యతో పాటు క్రమశిక్షణ, ఏకాగ్రత అవసరమని అప్పుడే ఉన్నత స్థాయి చేరుకోగలమన్నారు. చిన్నగోవిందు మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డుకాదని మానసిక ఉల్లాసం కోసం క్రీడాలపై దృష్టి సారించాలని కోరారు. అకాడమీక్ అడ్వైసర్ రాజేంద్ర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు తల్లి తండ్రులకు కళాశాల, దేశానికి మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో చైర్మన్ సునీల్, కరెస్పాండంట్ రవీంద్రబాబు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు

విశాలాంధ్ర-తడ: రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక కాల్ సెంటర్‌ను ఇంచార్జ్ ఎంపీడీవో విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడ మండల పరిధిలోని అన్ని గ్రామీన ప్రాంతాలలో పారిశుద్ధ్యం త్రాగునీరు వీధి దీపాల సమస్యలకు సంబంధించి ఫిర్యాదులు స్వీకరించేందుకు మండల స్థాయి ప్రత్యేక కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి ఇద్దరు కార్యదర్సులను నియమించి ఉన్నట్లు ఆయన తెలిపారు. కార్యదర్శుల ఫోన్ నెంబర్లతో పాటు జిల్లాస్థాయి కాల్ సెంటర్ ఫోన్ నెంబరు డిస్ప్లే చేసి ఉన్నామని అన్నీ పనిదిలాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటారని ఆయన తెలియజేశారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

టిడిపి కార్యకర్తకు పరామర్శ

విశాలాంధ్ర-రొంపిచర్ల: రొంపిచర్ల మండలం మోట మల్లెల గ్రామం, బాలనాగి ఒడ్డి గారి పల్లికి చెందిన సీనియర్ తెలుగుదేశం కార్యకర్త శివారెడ్డి తల్లి చనిపోయారు. ఈ విషయం తెలిసిన పుంగనూరు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ చల్లా బాబు రెడ్డి బాలనాగిరెడ్డి గారి పల్లికి వెళ్లి శివారెడ్డిని ఓదార్చి, వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. వారి వెంట పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

తడలో మోస్తరు వర్షం.. జాతీయ రహదారిపై నిలిచిన నీరు

విశాలాంధ్ర-తడ: తడ మండలంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం మధ్యాహ్నం తరువాత భారీ వర్షం కురిసింది. తడ, తడ కండ్రిగ, పూడి, కారూరూతోపాటు మండలంలోని అన్నీ గ్రామాల్లో కుండపోతగా వానపడింది. తడలో ఉదయం నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు సాధారణ వాతావరణం నెలకొంది. తర్వాత ఒక్కసారిగా వాతావరణం మారిపోయి ఆకాశం మేఘావృతమై వర్షం మొదలైంది. సమారు గంటపాటు భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచింది. పల్లపు పొలాల్లో గట్ల మీద నుంచి వర్షంనీరు పారింది. సాయంత్రం వాతావరణం మారిపోయి ఆకాశంలో దట్టంగా మేఘాలు కమ్ముకున్నాయి. తరువాత గంటపాటు ఆగకుండా వర్షం పడింది. గత వారం రోజుల నుంచి వేడి వాతావరణంలో ఇబ్బంది పడుతున్న ప్రజలు ఈ వర్షంతో ఉపశమనం చెందారు. జాతీయ రహదారి నిర్వాహకులు డ్రైనేజీ కాలువలకు మరమ్మతు పనులు చేయకపోవడంతో వర్షం కురిస్తే వర్షపు నీరు మురుగు నీటిలో కలిసి రహదారిపై నిలిచి కొనేరును తలపిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడ కండ్రిగ కెనరా బ్యాంక్ వెళ్లే సర్వీస్ రోడ్డు, చెన్నై నుండి శ్రీకాళహస్తికి వెళ్ళే సర్వీస్ రోడ్డు, జాతీయ రహదారిలో గల బిగ స్టే సమీపంలో రహదారి పైనే వర్షపు నీరు నిలిచి పోవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా జాతీయ రహదారి సిబ్బంది కాలువలను మరమ్మత్తు చేసి వర్షపు నీరు రహదారిపై నిలిచి పోకుండా శాశ్వత పరిష్కారం కల్పించాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

పని మనిషే దొంగ

విశాలాంధ్ర-గంగవరం: పనిషే దొంగతనం చేసిన సంఘటన మండలంలోని కీలపట్లలో వెలుగు చూసింది. ఆగస్టు 2వ తేదీన కీలపట్ల గ్రామానికి చెందిన కుమరేష్ కుటుంబ సభ్యులతో బయటి ఊరికి వెళ్లిన సమయలో తన ఇంట్లో బంగారం దొంగతనం జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. విచారణ జరిపిన సీఐ చిన్నగోవిందు కుమరేష్ దగ్గర పనిచేసే పనిమనిషి గురుమూర్తి (30) దొంగతనం చేసినట్లు గుర్తించారు. అతనిని అరెస్టు చేసి విచారణ చేయగా నేరం ఒప్పుకోగా అతని వద్ద నుండి బంగారం స్వాధీనం చేసుకొన్నట్లు పోలీసులు తెలిపారు.

చెరువులకు పూర్వ వైభవం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మండలంలోని అన్నదాతలకు అండగా నిలిచేలా చెరువులకు పూర్వ వైభవం తీసుకొస్తామని టీడీపీ సీనియర్ నేత తాటిపర్తి ఈశ్వర్ రెడ్డి అన్నారు. ఎంపేడు పంచా యతీలో వైసీపీ నాయకుల చేత కబ్జాకు గురైన వెంగన్నగుంట చెరువులో మంగళవారం ఆయన ఆక్రమణలు తొలగించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎండనక, వాననక ఆరుగాలం శ్రమించే రైతులు పంటలు పండించాలంటే సాగు నీరు చాలా అవసరమన్నారు. అయితే చెరువులను అభివృద్ధి పరిచి ప్రతి ఆయకట్టుకు సాగు నీరందించాల్సిన వైసీపీ నేతలు ఈ ఐదేళ్లలో చెరువులను చెరబట్టారని మండిపడ్డారు. దివంగత మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి రైతులు సాగునీటి కోసం ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చెరువులు, గుంటలు, వరవ కాలువలు, పంట కాలువల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ నేతల చెరలో ఉన్న కాలువలు, వరవ కాలువలు, చెరువులు, కుంటలను కాపాడి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అలాగే సర్పగుంట, తేరిచెట్టి గుంట, రెడ్డిగుంటలు కూడా ఆక్రమణలకు గురయ్యాయని తెలిపారు. ప్రభుత్వ హయాంలో వైసీపీ నేతలు సాగించిన భూ ఆక్రమాలపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఉపాధిహామీ పనుల పరిశీలన

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను మంగళవారం ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్ పరిశీలించారు. ఉపాధి హామీ పనులను చేస్తున్న వారితో మాట్లాడుతూ కొలతల ప్రకారం పనులు పూర్తి చేయాలని సూచించారు. కొలతల ప్రకారం పూర్తి చేసిన వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వేతనం రోజుకు రూ.300లు పొందవచ్చన్నారు. అదేవిధంగా జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఉపాధి పనులలో పాల్గొనాలని కోరారు. ప్రతి కుటుంబం వంద రోజులు పని దినాలు పొందవచ్చన్నారు. క్షేత్ర సహాయకులు, సిబ్బంది కలసి గ్రామాలలో ఉన్న ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు ఎక్కువగా ఉపాధిపనిని వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని కోరారు. ఎంపీడీవో వెంట ఈవోపీఆర్డీ తరుణాక్షరెడ్డి, ఉపాధిహామీ క్షేత్ర సహాయకుడు పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో రోడ్లన్నీ జలమయం

విశాలాంధ్ర-సూళ్లూరు పేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. సాయి నగర్, హోలీ క్రాస్ హై స్కూల్, వనంతోపు, మార్కెట్ కూడలి వద్ద రోడ్లన్నీ జలమయంతో చెరువులను తలపించాయి. వాహనదా రులు, స్కూల్ పిల్లలు, మోకాలు లోతు వర్షపు నీటిలో నడుచుకుంటూ రావాల్సిన పరిస్థితి కి అసహనం వ్యక్తం చేశారు. పట్టణంలో ఎక్కడ చూసినా రోడ్లు గుంతల మయంగా ఉండడం తో ఏ గుంటలో పడతామో అనే భయంతో వాహనదారులు, పాదచారులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి కారణం సూళ్లూరుపేటలో సరైన డ్రైనేజీ వసతులు లేనందువలనే రోడ్లు పై వర్షపు నీరు నిలుస్తున్నాయని తెలిపారు. గతంలో కురిసిన భారీ వర్షానికి హోలీ క్రాస్ నుండి శ్రీహరికోట వెళ్లే రోడ్డు మార్గం పై భారీ నీరు చేరడంతో శ్రీహరికోటకు వెళ్లేందుకు కూడా అవకాశం లేకుండా పట్టణ ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్న సంఘటన విధితమే, ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని పట్టణ వీధుల్లో వర్షపు నీరు నిలవకుండా ఉండేలా చర్యలు చేపట్టాలని పేట ప్రజలు కోరుతున్నారు.



కలెక్టర్లు, ఎస్పీలు, అధికారుల సమావేశంలో

సిఎం చంద్రబాబు దిశ నిర్దేశం ఆదర్శనీయం

టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కలెక్టర్లు, ఎస్పీలు, ముఖ్య అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించడాన్ని టిడిపి రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం పార్టీ కార్యాలయం నందు పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన ఆయన మాట్లాడుతూ ఈ నెల 5వ తేదిన అమరావతి సచివాలయం నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కలెక్టర్లు, ఎస్పీల, ముఖ్య అధికారుల ప్రత్యేక సమావేశంపై హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలలో సైకో జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో వ్యవస్థలన్నీ విధ్వంసం అవడం నిదర్శనమని తెలిపారు. మరి ఈరోజు గత ఐదు సంవత్సరాలు అధికారంలోకి వచ్చిన సైకో ప్రభుత్వం వచ్చిన ఏడు రోజులకే ప్రజావేదికను కూల్చివేసి విధ్వంసకర పరిపాలనకు నాంది పలకడం జరిగిందని, అటువంటి విధ్వంశికర పరిపాలనలో అమరావతి, పోలవరం ధ్వంసం చేయడం, రాష్ట్ర అభివృద్ధిని 30 ఏళ్లు వెనక్కి పంపడం జరిగిందన్నారు. రాష్ట్రాన్ని కాపాడాలనే లక్ష్యముతో రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి, సంపద సృష్టించడంలో ముందుకు పోవాలని ఒక దార్శనికుడైన భవిష్యత్ తరాలకు మార్గదర్శకుడైన అమరావతి సృష్టికర్త, సైబరాబాద్ నిర్మాణ కర్త అయిన ఉమ్మడి రాష్ట్రాల ముఖ్యమంత్రిగా పనిచేసిన అనుభవజ్ఞులు, నిరంతర శ్రామికులైన ప్రస్తుత ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడుకి ఈ రాష్ట్రాన్ని గాడిని పెట్టగల శక్తి ఉందని, ఆ ఆలోచనతో రాష్ట్రంలో ఉన్న ప్రజలంతా ముక్త కంఠముతో ఆదరించి పెద్ద ఎత్తున 164 స్థానాలు అధికారంలోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. దానికి నిదర్శనమే కలెక్టర్, ఎస్పీల సమావేశం రాష్ట్ర అభివృద్ధికి దిశా నిర్దేశం చేస్తూ నిర్వహించడాన్ని ఒక చారిత్రాత్మకం అని అన్నారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 135 బీసీ కులాలను గుర్తించి, వారి ఆర్థిక పరిస్థితులపై సమగ్రమైన సర్వే జరిపించి, వారిని ఆర్థికంగా కాపాడాలనే ఆలోచన చేయడం, ఆ విధంగా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం పై హర్షం వ్యక్తం చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేసి, జగన్మోహన్ రెడ్డి వారి శాసనసభ్యులు భూ కబ్జాలకు ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు నమోదు చేయడం, బిసి వర్గాలను అణిచివేయడం, వెనుక బడి వర్గాలు అణగారిన వర్గాలకు చెందిన అసైన్డ్ భూములను ఫ్రీ ఓల్డ్ ద్వారా కొందరి అధికారుల అండతో దోచుకోవడం జరిగిందని, ఆ అన్నింటినీ పరిశీలించాలని కలెక్టర్లకు అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు ఇవ్వడం శుభపరిణామం అన్నారు. దానిమీద హర్షం వ్యక్తం చేస్తున్నామని, స్వాగతిస్తున్నామన్నారు. అక్రమ కేసులు అన్నింటిపై పోలీస్ అధికారులు తక్షణం గత ఐదు సంవత్సరాల పరిపాలనపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో మనకు అధికారం ఇచ్చింది సేవకులుగా పనిచేయడానికి తప్ప, ప్రజా సంక్షేమానికి తప్ప వేరొక దానికి కాదు... సేవకులు నేను ఒక సేవకుడిని మీతో పాటు ప్రజలకు సర్వీస్ చేయడానికి ఉన్నానే తప్ప, అధికార దర్పం చూపడానికి కాదనడాన్ని ముఖ్యమంత్రి నిరాడంబరతకు నిదర్శనం అన్నారు. ప్రజాస్వామ్యానికి విలువని ఇచ్చి ప్రజల అభిప్రాయాలను గౌరవించి ప్రజలకు కావలసినటువంటి కనీస అవసరాలను తీర్చాల్సిన బాధ్యత మన ప్రభుత్వం మీద ఉందని చంద్రబాబు నాయుడు భావించారని, కష్టపడే ముఖ్యమంత్రిని ప్రజల కోసం పాటుపడే నాయకుడిని కాపాడుకోవాల్సిన బాధ్యత తెలుగు ప్రజల మీద ఉందనిని గురువారెడ్డి అన్నారు.

యుద్ధప్రాతిపదికన కాలువ పూడికతీత పనులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మున్సిపల్ పరిధిలోని కాలువల పూడికతీత పనులను మున్సిపల్ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పూడికతీత పనులు జరుగుతున్నాయి. మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని జయరాం రావు వీధి నందు గల కాలువల పూడికతీత పనులను మున్సిపల్ సిబ్బంది ప్రారంభించారు. పట్టణ పరిధిలోని వడ్డేర, ఓటేరు, కన్నలి, నాగులగుంట కాలువల నందు పేరుకుపోయిన చెత్తాచెదారాలను తొలగించారు. అదేవిధంగా ప్రజలు కాలువలలో చెత్తాచెదారం వేయకుండా సహకరించాలని ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు ప్రజలను కోరారు. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు దరిచేరవని, కావున ప్రతి ఒక్కరూ తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలు ఎక్కడ పడితే అక్కడ చెత్తవేయరాదని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ లలిత, శానిటరీ సెక్రటరీ శైలజ, మేస్త్రీలు శ్రీకాంత్, దినకర్, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ కార్మిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోల్ బాల్ పోటీల్లో క్యాండర్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-చంద్రగిరి: రోల్ బాల్ పోటీలో చంద్రగిరి మండలంలో ని క్యాండర్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. గత నెల 27, 28వ తేదీల్లో విశాఖపట్నంలో జరిగిన ఆరవ రాష్ట్ర స్థాయి రోల్‌బాల్ పోటీల్లో చిన్నారులు అద్భుత ప్రతిభ కనబరిచారు. అండర్ 11 బాలుర విభాగంలో చిరాగ్ కృష్ణ, నిహాల్ రెడ్డి బంగారు పతకం సాధించారు. అండర్ 11 బాలికల విభాగంలో యోషిత కాంస్య పథకం సాధించింది. అండర్ 17 బాలుర విభాగంలో పురుషో త్తం, లలిత్, మర్వాన్, హారీష్, హేత్విక్ రజత పథకం సాధించారు. పథకాలు సాధించిన క్రీడాకారులను శు క్రవారం జరిగిన సన్మాన సభలో ప్రిన్సిపల్ నాగ శ్వేత వీరిని మరియు కోచ్ కార్తీక్ ను అభినందించారు. ఈ చిన్నారులు త్వరలో జరగబోయే సౌత్ ఇండియా మరియు నేషనల్ పోటీల్లో పాల్గొంటారని కోచ్ కార్తీక్ తెలిపారు.

ప్రతి ఒక్క రైతు పంట నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-పాలసముద్రం: సెప్టెంబర్ 15వ తేదీ లోపు ఈ పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఢిల్లీ ప్రసాద్ అన్నారు. ప్రతి రైతు తాము పండించిన పంటను నమోదు చేసుకుంటేనే వారికి ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు ఇన్పుట్ సబ్సిడీ ఇన్సూరెన్స్ బ్యాంకు రుణాలు పొందడానికి అర్హులు అవుతారని ఆయన అన్నారు. తర్వాత తాసిల్దార్ అరుణ కుమారి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ సిబ్బంది రెవిన్యూ సిబ్బంది సంయుక్తంగా చేపడుతుందని కావున ప్రతి ఒక్క సిబ్బంది ఈ కార్యక్ర మాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఇందులో ఎటువంటి అలసత్వం వహించిన సహించేది లేదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

సూపర్ బజార్ నూతన కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు ది బాలాజీ కో ఆపరేటివ్ సూపర్ బజార్ నూతన కమిటీ ఏర్పాటు మంగళవారం జరిగింది. ఈ నెల నాలుగో తేదీతో ప్రస్తుత కమిటీ గడువు ముగియడంతో నూతన కమిటీని ఏర్పాటు చేస్తూ సహకార సంఘ కమిషనర్ నుంచి జిల్లా కోపరేటివ్ అధికారికి ఆదేశాలందాయి. ఇందులో 11 మందితో కూడిన నాన్ అఫీషియల్ పర్సన్ ఇన్చార్జ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. సూపర్ బజార్ అధ్యక్షులుగా ఆర్.వి.బాలాజీ, ఉపాధ్యక్షులుగా పి. సుధాకర్ రెడ్డి (వి.కోట), సభ్యులుగా కే. చంద్రశేఖర్ రెడ్డి (బైరెడ్డిపల్లి), బి. సత్యమూర్తి (పలమనేరు టౌన్), కట్టా జగదీష్ కుమార్ (పలమనేరు టౌన్), కే.శ్రీరాములు (పెద్దపంజాణి), అష్రఫ్ అలీ (వి. కోట), బి. సెల్వరాజు (పలమనేరు మండలం), టి. శీనప్ప (గంగవరం), టి. రవి (గంగవరం). కే. కోటేశ్వర్లు (పలమనేరు టౌన్)లు ఉన్నారు. ఈ సందర్భంగా స్థానిక సూపర్ బజార్ లో మేనేజర్ బాలకుమార్ ఆధ్వర్యంలో నూతన పాలకవర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. కమిటీ సభ్యుల సహకారంతో సూపర్ బజార్ అభివృద్ధికి కృషి చేస్తామని నూతన అధ్యక్షులు ఆర్వీ.బాలాజీ పేర్కొన్నారు. అనంతరం పాలకమండలి ఏర్పాటుకు సహకరించిన పలమనేరు శాసన సభ్యులు అమర్నాథరెడ్డిని ఎమ్మెల్యే కార్యాలయంలో కలసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో పలమనేరు పట్టణ మరియు గంగవరం మండలం నాయకులు పాల్గొన్నారు.

తల్లి పాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-వి.కోట: ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మంగళవారం మండలంలోని కొంగాటం పంచాయతీ సందగట్టు అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న తల్లులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి తల్లి వారి చంటి పిల్లలకు తల్లిపాలు తప్పక అందించాలని సూచించారు. అప్పుడే పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంతో ఎదుగుతారన్నారు. ఇదే విషయాన్ని గర్భవతులకు కూడా తెలియజేస్తూ.. ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ్రామ వీధులలో తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ ఫ్లకార్డ్స్ పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. లితల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలను బిడ్డకు, తల్లికి ఉన్నటువంటి ఉపయోగాలు గురించి వివరించారు. కార్యక్రమంలో బైరెడ్డిపల్లి ప్రాజెక్టు సిడిపిఓ మాధవి లత, సూపర్వైజర్ జి.మాధవి లత అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలసిన ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్

విశాలాంధ్ర-పలమనేరు : తిరుపతికి చెందిన దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పి. రామకృష్ణారెడ్డి మంగళవారం పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆ మేరకు పలమనేరు ఎమ్మెల్యే కార్యాలయంలో స్థానిక ఎండోమెంట్ సిబ్బందితో కలసి సన్మానించారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవస్థానంలో ఈ నెల 7,8,9 తేదీలలో జరగనున్న సహస్ర కలశ కుంభాభిషేకానికి విచ్చేయాలని ఆహ్వానించారు. ఆయన వెంట పలమనేరు దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ ఆదివాసీ గిరిజన దినోత్సవాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రపంచ ఆదివాసీ గిరిజన దినోత్సవాన్ని జయప్రదంచేయం డని తిరుపతి పార్లమెంటు యస్.టి.సెల్.అధ్యక్షులు యం.సుబ్బయ్య పిలుపు నిచ్చారు. ఈ నెల 9వ తేది శుక్రవారం ఉదయం9 గంటలకు తిరుపతి పట్టణం నందు గిరిజన భవనంలో ప్రభుత్వ ఆదేశాలమేరకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం అంగరంగవైభవంగా జరుగుతుందని చెప్పారు. తిరుపతిపార్లమెంట్ గిరిజన సోదర సోదరీమణులు ఈ కార్యక్రమములో పాల్గొని జయప్రదం చేయవలసినదిగా తిరుపతి పార్లమెంటు యస్.టి.సెల్.అధ్యక్షులు యం.సుబ్బయ్య కోరారు.

తాగునీటి సమస్యపై స్పందించని అధికారులు నాయకులు.

విశాలాంధ్ర-చిన్నగొట్టిగల్లు: చిన్నగొట్టిగల్లు మండలం జంగావాన్లపల్లి పంచాయతి లో శనివారం జరిగిన ఊరి సమస్య విషయంలో పక్క గ్రామానికి చెందిన టిడిపి నాయకులు చెప్పినట్లు వినలేదని అక్కసుతో తాగునీటి మోటర్‌కు తాళం వేసి తీసుకెళ్లారు. దీనిపై ఎంపీడీవోకు ఫిర్యాదు చేయడం జరిగింది. నాలుగు రోజులు కావస్తున్న ఇంతవరకు త్రాగునీరు లేక చాలా ఇబ్బంది పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.

గ్యాప్-పొలంబడి కార్యక్రమం

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు మండలం గుండ్లపల్లి గ్రామం నందు వ్యవసాయశాఖ మరియు రైతు ఉత్పాదక సంస్థ ఆధ్వర్యంలో గ్యాప్-పొలంబడి కార్యక్రమం ప్రభుత్వ ఆదేశాలు మేరకు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సహాయ వ్యవసాయ సంచాలకులు అన్నపూర్ణాదేవి , మండల వ్యవసాయ శాఖ అధికారిణి సంధ్య పాల్గొన్నారు.ఈ పొలంబడి నందు రైతులకు మెరుగైన వ్యవసాయ పద్ధతులు తెలియజేస్తూ వారిని పురుగుమందులు, ఎరువులు రహిత పంటలను పండించేల ప్రోత్సాహించారు.ఈ కార్యక్రమంలో మట్టినమూనా, నీటి నమూనా పరీక్షల వలన పంటల పై ప్రభావం గూర్చి వివరించారు. రఘునాథ్ రెడ్డి, గోపాల్ రెడ్డి పొలం నందు రైతులతో సందర్శించి క్రిమిసంహారక మందుల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కుమార్ నాయుడు,రైతు సేవా సిబ్బంది ప్రేమ, స్పందన రైతులు పాల్గొన్నారు

వీఆర్వో సుధాకర్, ఎర్రయ్యలపై చర్యలు తీసుకోవాలని ధర్నా

విశాలాంధ్ర - గంగవరం: గంగవరం మండలం గండ్రాజు పల్లి గ్రామానికి చెందిన దళితుల భూమిని అగ్రకుల పెత్తందారులకు అడ్డదారుల్లో రికార్డులు సృష్టించిన వీఆర్వో సుధాకర్, ఎర్రయ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా నాయకులు డివి మునిరత్నం, వేలాయుధం డిమాండ్ చేశారు. అందులో భాగంగా మంగళవారం ఆ సంస్థ ఆధ్వర్యంలో గంగవరం తాసిల్దార్ కార్యాలయం ముందు బాధితులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పార్థసారథి ,మణి, రవికుమార్ మాట్లాడుతూ దళితుల భూములు అమ్మకం, కొనుగోలు చేయరాదని చట్టం ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారులు అగ్ర కులస్తులు ఇచ్చే డబ్బులకు ఆశపడి దళితుడు ఆరెప్పపై సర్వే నెంబర్ 189/1లో 1.42 సెంట్లు భూమిని అగ్రకులస్తులైన ధరణి, సుబ్రహ్మణ్యంశెట్టి పై నమోదు చేయడం దుర్మార్గమన్నారు. బాధితులు తమ భూమి ఆన్లైన్లో నమోదు చేయమని రెండు సంవత్సరాలుగా ప్రాధేయ పడుతున్న న్యాయం చేయలేని వీఆర్వోల పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆరెప్ప భూమిని ఆన్లైన్లో యధాతథంగా కొనసాగించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం, అన్నపూర్ణ, సరస్వతి, లక్ష్మమ్మ, సాంబశివ, శివన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు పని భద్రత కల్పించాలి

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్య పాలెం మండలంలోని చిన్న పాండూరు. వరదయ్యపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రల వద్ద ఆశా వర్కర్ల యూని యన్ ఏఐటీయూసీ జిల్లా నాయకులు. వాణి. చంద్రయ్య ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల కోర్కెల సాధన దినం పాటించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు పని భారం తగ్గించాలని ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రత ఆరోగ్యం ప్రజల ఆరోగ్యం కాపాడే విషయంలో ఆరుగాలం కష్టించి పనిచేస్తున్న ప్రభుత్వాలు మమ్మల్ని గుర్తించకుండా స్కీం వర్కర్ల పేరుతో మా కష్టాలను దోసుకుంటుం దని వాపోయారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న గర్భవతుల ఆరోగ్యాన్ని పరిరక్షించడంలోనూ గ్రామీణ ప్రాంతాలలో ప్రభలే కాలరా. ఫైలేరియా. క్షయ మలేరియా టైఫాయిడ్ లాంటి అనేక రోగాలను గుర్తించడంలో ఆశా వర్కర్లకు ఆధారపడి ఉందని అలాగే గ్రామాలలో జరిగే ప్రతి సర్వే. లెక్కలు మేమే సమర్పించాలని. సమాజంలో అంటువ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడంలోనూ ఆశ వర్కర్లు ముందుంటున్నారని అయితే వీరికి పని భద్రత లేకుండా ధరలకు అనుగుణంగా జీతాలు పెంచకుండా ప్రభుత్వాలు పెడుతున్న సంక్షేమ పథకాలు ఆశా వర్కర్లు కల్పించకుండా అన్యాయం చేస్తున్నారని ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం మా కోరికలను నెరవేర్చాలని లేకుంటే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వాణి చంద్ర డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో చిన్నపాండూరు వరదయ్యపాలెం ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

అర్ధరాత్రి పూజలకు చెక్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ అధికారులు అనుకుంటే ఏదైనా సాధిస్తారని నిరూపించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులను అర్ధరాత్రి రాహు కేతు పూజల పేరుతో స్థానిక వ్యాపారులు కొందరు మోసం చేస్తున్న విషయాన్ని విశాలాంధ్ర జాతీయ దినపత్రికలో ప్రచురితమైన కథనాన్ని తెలుసుకున్న అధికారులు సోమవారం రాత్రి ఆలయ పరిసరాల్లో నిఘా పెట్టారు. ఆలయ సీఎస్వో నాగభూషణం యాదవ్ ఆధ్వర్యంలో హెూంగార్డులు, సెక్యూరిటీ సిబ్బంది భిక్షాల గాలి గోపురం, రంగుల గోపురం, శివయ్య గోపురాల వద్ద కాపలా ఉండడంతో అక్రమ వ్యాపారులు దరిదాపులకు రాలేదు. ఇదేవిధంగా ప్రతిరోజు రాత్రి భద్రత కొనసాగిస్తామని సీఎస్వో తెలిపారు.

ఆటో డ్రైవరును అభినందించిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-చిత్తూరు: గుడిపాల మండలం, 189- కొత్తపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవరు జి.రమేష్ బాబు కేరళ రాష్ట్రంలో సంభవించిన వరద బాధితుల కొరకు కేరళ సహాయ నిధికి తన రోజు వారి కూలి నుండి రూ.3,300 లను విరాళముగా ఇందుకు సంబంధించిన చెక్కును జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు అంద జేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆటో డ్రైవర్ రమేష్‌బాబు దాతృత్వాన్ని అభినందించారు.

ముక్కంటి సేవలో తణుకు ఎమ్మెల్యే

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని మంగళవారం తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈయనకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంటు కమిషనరు మల్లికార్జున ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎవరి మతాన్ని వారు ప్రకటించుకునే హక్కు ఉంది

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రజాస్వామ్య దేశంలో ఆర్టికల్ 25,26, 26 ప్రకారం ఎవరి మతాన్ని వారు ప్రకటించుకునే హక్కు అందరికీ ఉందని శ్రీ కాళహస్తి పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పాస్టర్లు తెలిపా రు. ఈ సందర్భంగా వారు శ్రీకాళహస్తి పట్టణంలోని నిత్య జీవరాధన మంది రంలో మంగళవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈనెల 1న ఏర్పేడు మండలంలోని మునగ పాలెం గ్రామంలో క్రైస్తవ సువార్త బృందం దేవుని మార్గం కరపత్రాలను పంచుతూ ఉండగా అదే గ్రామానికి చెందిన వెంకటరమణ నాయుడు కరపత్రాలను బైబిల్ గ్రంథాలను చించి వేసి నాన విధములుగా దుర్భసలాడుతూ మహిళల నీ కూడా చూడకుండా గాయపరిచా_న్నారనీ ఈ సందర్భంగా ఈ దాడిని ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఆర్టికల్ 25, 26, 27 ప్రకారం ఎవరి మతాన్ని వారు ప్రకటించుకునే హక్కు అందరికి ఉందని చెప్పారు. ఏర్పేడు మండలంలో జరిగిన ఘటనలు మరల పునరావృతం అయితే దేశంలోని నలుమూలల్లో ఉన్న క్రైస్తవ సంఘాలతో భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు కే సుందర్ రాజు, అధ్యక్షులు అంబ్రోస్, కమిటీ సభ్యులు భాస్కరరావు, రాజేంద్రన్, మోహన్ రావు, లాజర్, ఇమ్మానుయేల్, మోజెస్ కొండయ్య, జాన్ పీటర్, లాల్ బ్రదర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రిప్ ఇరిగేషన్ కొరకు రైతులు దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర-సోమల: సోమల మండలంలోని రైతులు కొరకు ప్రభుత్వం వారు సబ్సిడీపై డ్రిఫ్ ఇరిగేషన్ కొరకు స్థానిక ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో దరఖాస్తులు కోరుచున్నారు.సూక్ష్మ బిందు సేద్యం కొరకు అవసరమైన మండలం లోని రైతులు ఆయా పరిధిలో గల ఉద్యానవన శాఖ అధికారులును కార్యాలయం పని వేళల్లో సంప్రదించి దరఖాస్తు చేసుకోగలరు. ఈ అవకాశంను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సచివాలయ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడిగా కోటేశ్వరరావు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులుగా తిరుపతి జిల్లా ఏర్పేడు మండలానికి చెందిన తోటకూర కోటేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల కార్యవర్గ సమావేశం మంగళ వారం విజయవాడలో జరిగింది. ఈ తోటకూర కోటేశ్వరరావును అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... రాష్ట్ర సమాఖ్య తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి మండలికి పేరు పేరునా శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిదంగా ప్రభుత్వం తీసుకునే ప్రతి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సచివాలయ ఉద్యోగులుగా ఎల్లప్పుడూ ముందుండి విజయవంతంగా పూర్తిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని వస్తామన్నారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమాఖ్య తరపున చాలా రోజుల నుంచి పెండింగ్ ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. సచివాలయ ఉద్యోగులకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలన్నారు. సచివాలయ ఉద్యోగులకు ప్రొబేషన్ డిక్లరేషన్ ఆలస్యంగా చేసినందున రావలసిన బకాయిల్ని మంజూరు చేయాలన్నారు. సమస్యలన్నీ వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

ప్రభుత్వ వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలి

- కలెక్టరేట్ ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా

విశాలాంధ్ర - చిత్తూరు : ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద ఆందోళనలో భాగంగా చిత్తూరు నగరంలో కలెక్టరేట్ వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి, జిల్లా కన్వీనర్ ప్రవీణ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్స్ లో మౌలిక వసతులు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు కనీసం విద్యార్థులకు మరుగుదొడ్లు గాని స్నానపు గదులుగాని లేనటువంటి పరిస్థితి జిల్లాలో నెలకొంది అన్నారు. చిత్తూరు జిల్లా వ్యాప్తంగా 100కు పైగా ప్రభుత్వ హాస్టల్స్ ఉంటే దాదాపు 70 శాతం హాస్టల్లో పాతబడినటివి కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న భవనాలు ఉన్నాయని తెలిపారు. తక్షణమే విద్యార్థుల ప్రాణాలు దృష్టిలో పెట్టుకొని హాస్టల్ విద్యార్థులకు నూతన భవనాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గత ఎనిమిది నెలల నుంచి ప్రభుత్వ బీసీ,ఎస్సీ,ఎస్టీ హాస్టల్ విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న మెస్ ఛార్జీలు కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టళ్లకు సొంత భవనాలు లేక అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారు తక్షణమే సొంత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో చాలా హాస్టల్స్ లో పరిమితికి మించి ఎక్కువమంది విద్యార్థులు ఉంటున్నారని, తక్షణమే జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు అనుగుణంగా హాస్టల్ గదులు పెంచాలని విజ్ఞప్తి చేశారు.. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్స్ లో పనిచేస్తున్న ట్యూటర్లకు గత సంవత్సరం నుంచి జీతాలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందలేదని తక్షణమే జీతాలు చెల్లించాలని తెలిపారు. ప్రభుత్వ హాస్టల్స్ లో ఖాళీగా ఉన్న వార్డెన్ ట్యూటర్ అటెండర్ కమాటి కుక్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసి విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. డిగ్రీ అడ్మిషన్లు ఆన్లైన్ విధానాన్ని రద్దుచేసి ఆఫ్లైన్లో నిర్వహించాలని తెలిపారు ఉన్నత చదువులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు .జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల జూనియర్ డిగ్రీ కేజీబీవీపీ గురుకుల మోడల్ స్కూల్లో విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న బోధన బోధ నేతర సిబ్బంది పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని . విద్యార్థులకు పెద్దపీట వేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తక్షణమే విద్యార్థులకు ఇచ్చినటు వంటి హామీలు అమలు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం జిల్లా నాయకులు మున్నా, ప్రేమ్, సమీర్, బాలాజీ, సునీల్ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టా భూమిలో అక్రమంగా

ఇసుకను కాజేస్తున్నారు

- ఆదుకోండి మహాప్రభో....!

- అమెరికా నుంచి విశ్రాంత డీపీఆర్వో శంకర్‌రెడ్డి వేడుకోలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :'మాకు తిరుచానూరు లెక్కదాఖల సర్వే నెంబర్ 464 లో పట్టా భూమి ఉంది.దీనిని తిరుచానూరు, పాడిపేట,తనపల్లికి చెందిన కొందరు టీడీపీ నేతలు ఆక్రమిస్తున్నారు .ఆక్రమించడమే కాకుండ వాటాలు వేసుకుని మరీ పంచుకున్నారు. పట్టా భూమిలో ఉన్న ఇసుకను రాత్రి,పగలు అనే తేడా లేకుండా దోచుకుంటున్నారు. 40 ఏళ్ల పాటు ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేసి,పైసా పైసా కూడపెట్టుకుని భూమిని కొనుక్కొన్నాను. డీపీఆర్వోగా రిటైర్డ్ అయ్యాను. పిల్లలు అమెరికాలో ఉంటే చూద్దామని అమెరికాకు వచ్చాను. నేను లేని సమయం చూసుకుని ఇసుక కోసం నా పట్టా భూమిని పాడిపేటకు చెందిన మల్లి,తనపల్లికి చెందిన వెంకటాచలం, తిరుచానూరుకు చెందిన ఇంద్రారెడ్డి,దాసురెడ్డి, కిషోర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, తిరుపతికి చెందిన మణి ఒక గ్రూప్‌గా ఏర్పడి మరీ ఆక్రమించారు. ఇసుకను దోచేస్తున్నారు. ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం,మంత్రి లోకేష్, జిల్లా కలెక్టర్,ఎస్పీ స్పందించి కబ్జారాయుళ్ల నుంచి నా పట్టా భూమిని కాపాడండి మహాప్రభో....'అంటూ విశ్రాంత డీపీఆర్వో శంకర్‌రెడ్డి వేడుకున్నారు. ఆమేరకు అమెరికా నుంచి వీడియో ద్వారా అభ్యర్థించారు. 80 ఏళ్లకు పైగా వృద్ధుడైన మాజీ ప్రభుత్వ ఉద్యోగి చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో టీడీపీ నేతల ఇసుకదందా వెలుగులోకివచ్చింది. ఇన్నాళ్లు శంకర్‌రెడ్డి దగ్గర భూమిని కొన్నామని చెప్పుకుంటున్న ఇసుక స్మగ్లర్లకు చెంపపెట్టు అయింది .ఇసుక దందాను అడ్డుకోవాల్సిన సెబ్ అధికారులు, రెవెన్యూ,పోలీస్ అధికారులు ఇప్పటికైనా స్పందించి విశ్రాంత ఉద్యోగి పట్టా భూమిని ఇసుక స్మగ్లర్ల నుంచి కాపాడాలని పలువురు కోరుతున్నారు.

ముఖ్యమంత్రులకు వరం... రైతులకు శాపం

20 ఏళ్లలో 12 శాతం నిర్వాసితులకు మాత్రమే ప్యాకేజి - పదేళ్లుగా పోలవరం ప్రాజెక్టులో దోపిడీ..

సాంకేతిక అంశాలు పరిష్కరించకుండా నిర్మాణం ఎలా..?

ప్రాజెక్టుని పరిశీలించిన బీసీ యువజన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్

విశాలాంధ్ర - పుంగనూరు: పోలవరం ప్రాజెక్టులో గడిచిన కొన్నేళ్లుగా దోపిడీ జరగడం తప్ప.. పనుల్లో ప్రగతి కనిపించడం లేదని బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ ధ్వజమెత్తారు.. కొందరు అధికారులు, పార్టీ నాయకులతో కలిసి సోమవారం ఆయన ప్రాజెక్టు పనులను పరిశీలించారు.. ప్రాజెక్టు నిర్మాణంలో కీలకమైన స్పిల్ వే, ఛానెల్, కాఫర్ డ్యాములు, డయా ఫ్రమ్ వాల్ సహా ఇతర నిర్మాణ పనులను దగ్గరుండి చాలాసేపు పరిశీలించారు.. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ.. సాంకేతికంగా చేయాల్సిన పనులు ముందు చేయకుండా.. కమీషన్లు, కాసుల కోసం అత్యవసరంగా కొన్ని పనులు చేసేశారని.. ఆ కారణంగా గత పదేళ్లలో పోలవరం ప్రాజెక్టు పురోగతి అగమ్యగోచరంగా మారిందన్నారు.. కాఫర్ డ్యాములు పూర్తిగా నిర్మించకుండా డయా ఫ్రమ్ వాల్ నిర్మాణం.. అది కూడా నాణ్యత లేకపోవడం, నీటిని మళ్లించడంలో సాంకేతిక పద్ధతులు పాటించకపోవడం వంటి తప్పుల కారణంగా ప్రాజెక్టు నిర్మాణం మూడు అడుగు లు ముందుకు.. ఆరు అడుగులు వెనక్కు కదులుతుం దని పేర్కొ న్నారు.. కేంద్రం ఇచ్చిన సహకారాన్ని వాడుకోకుండా, రెండు ప్రభు త్వాలు కేవలం కాసుల కోసం వారికి నచ్చిన వారికి కాంట్రాక్టులు ఇచ్చుకుని.. అవినీతికి పాల్పడ్డారని దుయ్యబట్టారు.. కేవలం ఇది పాలకులకు మాత్రమే వరంగా మారిందని.. రైతులకు, నిర్వాసితులకు శాపంగా మారిందని ఆయన తెలిపారు..! రెండు దశాబ్దాలుగా నిర్వాసితుల సమస్యలు..! ఏదైనా సాగునీటి ప్రాజెక్టు నిర్మిస్తుంటే ముందుగా నిర్వాసితులను పునరావాసాలకు తరలించాలి.., ఆ తర్వాత ముంపు గ్రామాలకు ఖాళీ చేయించాలి, ఆపై అక్కడ రిజర్వాయర్ నిర్మాణం, ప్రాజెక్టు, కాలువల నిర్మాణం అన్ని పనులు సమాంతరంగా జరగాలి.. కానీ ఈ పోలవరం ప్రాజెక్టులో మాత్రం డబ్బులు త్వరగా మిగిలేలా కాలువ తవ్వకాల పనులు మొదట చేసేసి.. అలాగే అన్నిటా మిగుల్చుకునే పన్నాగమే పన్నారన్నారు.. మొత్తం 1.06 లక్షల మందికి పునరావాసం కల్పించాల్సి ఉండగా.., గత 20 ఏళ్లలో కేవలం 12% మందికి మాత్రమే పునరావాసం కల్పించారని.., ఆర్ అండ్ ఆర్ చట్టం ప్రకారం ప్రాజెక్టు పూర్తయ్యే సరికి 100% అందరికీ పునరావాసం కల్పించాలని.. కానీ ఇక్కడ ఆ పరిస్థితి లేదని పేర్కొన్నారు.. పునరావాసం కోసం కేంద్రం ఇచ్చిన నిధులు ఏం చేసారు..? కేంద్రాన్ని తప్పుదోవ పట్టించి పనులను అడ్డగోలుగా దోచుకోవడానికి చేయడం న్యాయమా అంటూ నిలదీసారు.. "ఇన్నాళ్లు జరిగినది పక్కన పెట్టి.. రానున్న రెండేళ్లలో ప్రాజెక్టుని పూర్తి చేసి, రైతులకు నీళ్లు అందించేలా ప్రభుత్వం పని చేయాలని.. లేని పక్షంలో బీసీ వై పార్టీ తరపున ప్రాజెక్టు దగ్గర ఉద్యమం ఉధృతంగా చేస్తామని.. రైతులకు పూర్తిగా అండగా నిలుస్తామని" హెచ్చరించారు.

పని సర్దుబాటు పేరుతో పాఠశాలల మూసివేత తగదు

- ఎస్టీయూ రాష్ట్ర నేత గాజుల నాగేశ్వరరావు

విశాలాంధ్ర-తొట్టంబేడు: పని సర్దుబాటు పేరుతో పదిమంది లోపు విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలను మూసివేయాలని ప్రభుత్వ ఆలోచనలు ఉపసంహరించుకోవాలని ఎస్టీయూ రాష్ట్ర నేత గాజులనాగేశ్వరరావు డిమాండు చేశారు. కేవీబీపురం మండలం అంజూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి గాజుల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం అనుసరించిన విద్యారంగ వ్యతిరేక విధానాల వలన ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యమైందన్నారు. జీవో నెంబర్ 117 అమలు ద్వారా ప్రాథమిక పాఠశాలలు విద్యార్థులు లేక బలహీన పడ్డాయన్నారు. 4 వేలకు పైగా పాఠశాలల్లో పదిమంది లోపు విద్యార్థులే ఉన్నట్లు ప్రభుత్వమే లెక్కలు తేల్చిందన్నారు. 22 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం పని సర్దుబాటు పేరుతో సబ్జెక్టు టీచర్ల కొరత తీర్చడం వల్ల మరిన్ని పాఠశాలల్లో టీచర్లు లేక విద్యా ప్రమాణాలు దెబ్బతింటాయన్నారు. జీవో నెంబర్ 117 ను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండు చేశారు. గత జనవరి నుంచి పదవీ విరమణ చెందిన టీచర్లను విద్యా సంవత్సరం ముగిసే వరకు వారి చివరి వేతనంతో కొనసాగించాలని తద్వారా విద్యార్థులకు బోధన కుంటుపడదని ఈ విధానం కొన్ని రాష్ట్రాల్లో అమల్లో ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు రమేష్ బాబు మాట్లాడుతూ... పని సర్దుబాటు ప్రక్రియను టిస్ డేటా ద్వారా ఆన్లైన్లో కాకుండా జిల్లా స్థాయిలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించాలని కోరారు. ఇక జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్నాథం మాట్లాడుతూ... 2022 జూలై నుంచి ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు వేతన సవరణ అమలు చేయాల్సి ఉందన్నారు. పీఆర్సీ అమలు చేసే లోపు తాత్కాలికంగా మధ్యంతర భృతి (ఐ.ఆర్) 30శాతం ప్రకటించాలని డిమాండు చేశారు. గత ప్రభుత్వం నియమించిన వేతన సవరణ కమిటీ చైర్మన్ మన్మోహన్ సింగ్ రాజీనామా చేసిన నేపథ్యంలో వెంటనే పీఆర్సీ చైర్మన్ ను నియమించాలని కోరారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు నెలవారీ పొదుపు చేసుకున్న పీఎఫ్, ఏపీజేఎల్ఐ మొత్తాల నుంచి రుణాలను మంజూరు చేయడంలో తీవ్ర జాప్యం జరగడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే పీఎఫ్, ఏపీజీఎల్ఐ రుణాలను, తుది చెల్లింపులను చెల్లించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు రాయపేడు. మురళీధర్, శ్రీకాళహస్తి డివిజన్ కన్వీనర్ సుధాకర్, ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్ చిర్రి హరికృష్ణ, నాయకులు నాగూర్, సునీల్, రాయ రవి, పురంధర్, చంద్ర, దాము తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ వ్యర్థాలు, చెత్త రోడ్లపై వెయ్యొద్దు

నగర శుభ్రతకు ప్రజలు సహకరించండి: కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర - తిరుపతి : అనుమతులు లేకుండా, ప్రజలకు ఇబ్బంది కలిగేలా నగరంలో హోర్డింగులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపా లక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య హెచ్చరించారు. మంగళవారం తెల్లవారజాము నుండి పారిశుద్ధ్య పనులను, అన్నా క్యాంటీన్లు పునః ప్రారంభోత్సవ పనులను, డ్రెయినేజీ కాలువలను, ఇంజినీరింగ్, హెల్త్ అధికారులు, సిబ్బందితో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఎక్కడపడితే అక్కడ, డివైడర్ల మధ్యలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. దీంతో ప్రజలకు, వాహన చోదకులు ఇబ్బందులు వస్తున్నాయని అన్నారు. వీరిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో తెల్లవారు జామున కవర్లు, గోతాల్లో చెత్త రోడ్లపై వేస్తున్నారని, వీటి వలన అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ప్రతి రోజు తమ సిబ్బంది మీ ఇంటి వద్దకే వస్తున్నారని, వారికి తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇచ్చి సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే భవన నిర్మాణ వ్యర్థాలను నగరంలో రోడ్లపైనే, పక్కనే పడేస్తున్నారని అన్నారు. భవన నిర్మాణ వ్యర్థాలను నిర్వహణ చేసే ప్లాంట్ తమ వద్ద ఉందని, టౌన్ ప్లానింగ్ సిబ్బందికి సమాచారం ఇస్తే ప్లాంట్ కు తరలిస్థారని అన్నారు. చెత్త, భవన నిర్మాణ వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ వేసి నగరంలో పరిశుభ్రతను పాడు చేయవద్దని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. చెత్త, భవన నిర్మాణ వ్యర్థాలు రోడ్డుపై వేస్తే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. నగరంలో స్థంబాల మధ్య కేబుల్స్ ఎక్కువగా ఉన్నాయని వాటిని సంబంధిత సంస్థలతో మాట్లాడి తొలగిస్తామన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ వెంకట్రామి రెడ్డి, డి. ఈ.లు విజయకుమార్ రెడ్డి, శ్రావణి, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు అన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం

విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాలో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

తిరుపతి సిటి, వడమాలపేట, నగరి, నాగలాపురం, డక్కిలి, ఐరాల,
రామచంద్రాపురం, సదుం, యాదమరి, వరదయ్యపాలెం
బంగారుపాలెం, రొంపిచెర్ల, పూతలపట్టు, శాంతిపురం, గుడుపల్లె

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 9490952134